Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 24] AMARAVATI, MONDAY, NOVEMBER 13, 2017.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 13th November, 2017.

### L. A. BILL No. 24 of 2017

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH WATER RESOURCES DEVELOPMENT CORPORATION ACT, 1997.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-eighth year of the Republic of India as follows:-

**1.** (1). This Act may be called the Andhra Pradesh Water Resources Development Corporation (Amendment) Act, 2017. Short title and commencement.

(2) It shall come into force on such date, as the Government may, by notification, appoint.

**2.** In the Andhra Pradesh Water Resources Development Corporation Act, 1997, in section 34,- Amendment of section 34. Act No. 12 of 1997.

(i) in sub-section (l),the expression, "(1)" shall be omitted;

(ii) sub-section (2) shall be omitted.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Water Resources Development Corporation was constituted by the Andhra Pradesh Water Resources Development Corporation Act, 1997 (Act No. 12 of 1997), for promotion and operation of irrigation projects, command area development and schemes for drinking water and industrial water supply and other allied and incidental activities like flood control.

According to section 34(1) of the said Act, the corporation may, subject to such conditions as may be prescribed in this behalf, borrow money from the financial institutions of Non-resident Indians or from open market by issue of guaranteed or unguaranteed bonds, debentures, stocks and otherwise, for the purpose of providing itself with adequate resources.

Further, according to section 34(2) of the said Act, the maximum amount which the Corporation may at any time have on loan under sub-section (1) shall not exceed rupees three thousand crores, unless the State Government fixes a higher maximum limit for this purpose.

In order to remove borrowing cap for obtaining loans by Andhra Pradesh Water Resources Development Corporation to complete the ongoing irrigation projects from open market at the lowest rate of interest by giving unconditional and irrevocable guarantee by the Government for repayment of loans, it is necessary to amend the Andhra Pradesh Water Resources Development Corporation Act, 1997 suitably.

In view of the above, the Government have decided to omit sub-section (2) of section 34 of the Andhra Pradesh Water Resources Development Corporation Act, 1997 to remove the borrowing cap for obtaining loans by Andhra Pradesh Water Resources Development Corporation to complete the ongoing irrigation project from open market at the lowest rate of interest by giving unconditional and irrevocable guarantee by the Government for repayment of loans.

This Bill seeks to give effect to the above decision.

**DEVINENI UMAMAHESWARA RAO**
Minister for Water Resources.

MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Water Resources Development Corporation (Amendment) Bill, 2017 after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**DEVINENI UMAMAHESWARA RAO**
Minister for Water Resources.

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature *(I/c)*.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2017, నవంబరు 13వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2017 లోని 24వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి కార్పొరేషను చట్టము, 1997ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరవై ఎనిమిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి కార్పొరేషను (సవరణ) చట్టము, 2017 అని పేర్కొనవచ్చును.

(2) ఇది ప్రభుత్వము, అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

34వ పరిచ్ఛేదమునకు సవరణ.
1997లోని 12వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి కార్పొరేషను చట్టము, 1997లోని 34వ పరిచ్ఛేదములో,-

(i) ఉపపరిచ్ఛేదము (1)లో పదబంధము "(1)" ని వదలివేయవలెను.

(ii) ఉపపరిచ్ఛేదము (2)ను వదలివేయవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి కార్పొరేషను చట్టము, 1997 (1997లోని 12వ చట్టము) ద్వారా ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి కార్పొరేషనును ఏర్పాటు చేయడం జరిగింది. నీటి పారుదల ప్రాజెక్టులు, ఆయకట్టు ప్రాంతాభివృద్ధికి మరియు త్రాగునీటి మరియు పారిశ్రామిక నీటి సరఫరా పథకములు మరియు వరద నియంత్రణ వంటి ఇతర సంబంధ మరియు అనుషంగికమైన కార్యకలాపముల అభివృద్ధి మరియు నిర్వహణ కొరకు ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి కార్పొరేషనును ఏర్పాటు చేయడం జరిగింది.

సదరు చట్టపు 34(1) పరిచ్ఛేదము, ప్రకారము కార్పొరేషను తగినన్ని వనరులను సమకూర్చుకొను నిమిత్తము ఈ విషయములో విహితపరచబడునట్టి నిబంధనలకు లోబడి, ఆర్థిక సంస్థల నుండి లేదా ప్రవాస భారతీయుల నుండి, గ్యారెంటి ఉన్న లేదా గ్యారెంటి లేని బాండ్లు, డిబెంచర్లు, స్టాకులు జారీచేయుట ద్వారా బహిరంగ మార్కెట్టు నుండి లేదా ఇతర విధముగా పైకమును అప్పుగా తీసుకొనవచ్చును.

అంతేకాకుండా, సదరు చట్టపు 34(2) పరిచ్ఛేదము ప్రకారము ఉపపరిచ్ఛేదము (1) క్రింద కార్పొరేషను ఏ సమయమునందైనను అప్పుగా తీసుకొను గరిష్ట మొత్తము, ఇందుకు సంబంధించి ఇంతకంటె ఎక్కువ గరిష్ట పరిమితిని రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించిననే తప్ప మూడువేల కోట్ల రూపాయలకు మించరాదు.

ఋణములను తిరిగి చెల్లించు నిమిత్తము ప్రభుత్వము ద్వారా షరతులు లేని మరియు రద్దు చేయుటకు వీలుపడని హామీని ఇచ్చుట ద్వారా అతి తక్కువ వడ్డీ రేటుకు బహిరంగ మార్కెట్ నుండి ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి కార్పొరేషను కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయుటకై ఋణములను పొందుట కొరకు అప్పుచేయుటకు గల అడ్డంకిని తొలగించుటకు గానూ, ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి కార్పొరేషను చట్టము, 1997ను తగు విధంగా సవరించవలసిన అవసరం ఏర్పడింది.

పై విషయము దృష్ట్యా, ఋణములను తిరిగి చెల్లించు నిమిత్తము ప్రభుత్వము ద్వారా షరతులు లేని మరియు రద్దు చేయుటకు వీలుపడని హామీని ఇచ్చుట ద్వారా కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయుటకై ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి కార్పొరేషను అతి తక్కువ వడ్డీ రేటుకు బహిరంగ మార్కెట్ నుండి ఋణములను పొందుట కొరకు అప్పు చేయుటకు గల అడ్డంకిని తొలగించుటకై ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి కార్పొరేషను చట్టము, 1997లోని 34వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము(2)ను వదిలి వేయవలెనని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ బిల్లుపై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

దేవినేని ఉమామహేశ్వర రావు,
జలవనరుల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి కార్పొరేషను (సవరణ) బిల్లు, 2017ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

దేవినేని ఉమామహేశ్వర రావు,
జలవనరుల శాఖ మంత్రి.

ఎం. విజయ రాజు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing at A. P. Legislative Assembly Printing Press, Amaravati